# ప్రథమ అధ్యక్షత్వ మరియు దర్శించి బోధించు సందేశములు, జూన్ 2013
# ప్రథమ అధ్యక్షత్వ సందేశము
## గుండ్రముగా తిరుగుట
### అధ్యక్షులు డీటర్ ఎఫ్. ఉక్‌డార్ఫ్ చే
**ప్రథమ అధ్యక్షత్వములో రెండవ సలహాదారులు**

తప్పిపోయిన వారు గుండ్రముగా తిరిగే స్వభావాన్ని కలిగియుంటారు అనే పాత సామెతను మీరు ఎప్పుడైనా విన్నారా?

ఇది నిజమా కాదా శాస్త్రీయంగా తీర్మానించాలని జేన్ ఎల్. సౌమన్, ఒక జర్మనీ సైకాలజిస్టు కోరారు. ఆ ప్రయోగం కొరకు పాల్గొనే వారిని ఒక పెద్ద అడవి ప్రాంతమునకు మరియు సహారా ఎడారికి ఆయన తీసుకొని వెళ్ళి మరియు వారు ఎక్కడికి వెళ్ళారో తెలుసుకొనుటకు ఒక భౌగోళిక స్థాన వ్యవస్థను ఉపయోగించారు. పాల్గొనే వారి వద్ద దిక్సూచి గానీ మరి ఏ వస్తువు గానీ లేదు. వారికివ్వబడిన సూచనలు సులభమైనవి: సూచించబడిన దిశలో తిన్నగా నడవాలి.

జరిగిన దానిని డాక్టర్. సౌమన్ తరువాత వివరించెను. "మేఘావృతమైయున్న ఒక రోజున వారిలో (కొందరు) (కనుచూపు మేర ఏ సంకేత బిందువులు లేక) మేఘాల వెనుక దాగియున్న సూర్యునితో నడిచారు. . . . వారిలో (అనేకులు) వారి స్వంత మార్గమునే పలుమార్లు దాటుచున్నారని గమనించకుండా, వారందరు గుండ్రముగా నడిచారు." సూర్యుడు ప్రకాశిస్తుండగానే మిగతా పాల్గొనేవారు, దూరముగా కనిపిస్తున్న నిర్దిష్ట కోణంతో నడిచారు. "వీరు. . . దాదాపు నేరుగా అనుసరించారు."1

ఈ అధ్యయనము వివిధ పద్ధతులలో ఇతరులచేత పలుమార్లు చేయబడింది.2 అన్నీ అదే విధమైన ఫలితాలనిచ్చాయి. కనిపించే ఆనవాళ్ళు లేనప్పడు, మానవులు గుండ్రముగా నడిచే స్వభావాన్ని కలిగియుంటారు..

లేఖనముల యొక్క మైలురాయి

ఆత్మీయ మైలురాళ్ళు లేకుండా, మానవజాతి అలాగే సంచరించును. దేవుని యొక్క వాక్యము లేనప్పడు, మనము గుండ్రముగా నడుస్తాము.

కాలారంభము నుండి ప్రతీ యుగములో ఈ నమూనా పునావృతమగుటను వ్యక్తులుగాను మరియు సమాజములుగాను మనము చూస్తాము. మనము దేవుని యొక్క వాక్యమును మరచినప్పడు మనము తప్పిపోయే స్వభావాన్ని కలిగియుంటాము..

ఇత్తడి పలకల కొరకు లీహైని తన కుమారులను తిరిగి యెరూషలేమునకు పంపించమని ప్రభువు ఆజ్ఞాపించుటకు కారణం నిస్సందేహంగా ఇదియే. లీహై యొక్క సంతానమునకు నమ్మకమైన మైలురాళ్ళు--సూచన అంశాలు--అవసరమని దేవునికి తెలుసు. సరైన మార్గములోనే ఉన్నారని తీర్మానించుకొనుటకు వారు ఉపయోగించుటకు అవి ఒక దారిని చూపిస్తాయి.

దేవుని యొక్క వాక్యమే లేఖనములు. మన రక్షకునికి దగ్గరగుటకు మరియు యోగ్యమైన లక్ష్యములను చేరుటకు అవి దేవుని యొక్క మైలురాళ్ళు అవి మనము ఏ మార్గములో ప్రయాణించాలో మనకు చూపును.

సర్వసభ్య సమావేశము యొక్క మైలురాయి

సర్వసభ్య సమావేశములో ఇవ్వబడిన సూచనలు మరొక మైలురాయి అది మనము సరైన మార్గములోనే ఉన్నామని తెలుసుకొనుటకు మనకు సహాయము చేయును.

"ఇటీవలే జరిగిన సంఘము యొక్క సర్వసభ్య సమావేశమున మాట్లాడిన స్త్రీలు మరియు పురుషులచే చెప్పబడిన మాటలను నేను విన్నానా? వారి మాటలను నేను చదివి మరియు మరలా చదివానా? వాటిని ధ్యానించి మరియు నా జీవితమునకు వాటిని అన్వయించానా? లేదా ఆ మంచి ప్రసంగములను కేవలం ఆనందించి మరియు నా వ్యక్తిగత జీవితములో వారి ప్రేరేపించు సందేశములను అన్వయించుటకు అశ్రద్ధ చేసానా? అని తరచూ నన్ను నేను ప్రశ్నించుకుంటాను.

మీరు వినుచున్నప్పడు లేదా చదువుచున్నప్పడు, మీరు పుస్తకములో ఒకటి లేదా రెండు మాటలను రాసుకొనవచ్చును. బహుశా కొన్ని పనులను మంచిగా లేదా విభిన్నంగా చేయాలని ఒడంబడిక చేసియుండవచ్చు. జరిగిన సర్వసభ్య సమావేశము యొక్క సందేశములను గురించి మాత్రమే ఆలోచించుము. మన కుటుంబములను బలపరుచుకొనుటకు మరియు మన వివాహములను మెరుగుపరుచుకొనుటకు అనేక మంది ప్రోత్సాహించారు. మన జీవితములను దీవించుటకు పలు ఆచరణాత్మక సిఫార్సులతో, ఈ లియహోనా యొక్క పత్రిక కూడా ఈ నిత్య విలువలపై దృష్టి పెడుతుంది. ఈ విలువగల సలహాను మనము రాసుకొని మరియు మన జీవితములలో అన్వయించుకొనుచున్నామా? ఈ నిజమైన మరియు విలువైన మైలురాళ్ళను గుర్తించి మరియు దాని వైపు మనము నడుచుచున్నామా?

సంచరించుటకు విరుగుడు

నేరుగా మరియు ఇరుకైన మార్గమున మనలను ఉంచుట కొరకు ఆత్మీయ మైలురాళ్ళు ఎంతో ఆవశ్యకమైనవి. కానీ మనము కేవలము వాటిని గుర్తించి మరియు వాటి వైపునడిస్తే-- అవి మనము ప్రయాణించు మార్గమునకు స్పష్టమైన నడిపింపును ఇచ్చును.

ఈ మైలురాళ్ళ చేత నడిపించబడుటను మనము తిరస్కరించినప్పడు, అవి క్షితిజ సమతలమును విచ్ఛిన్నం చేయడమే తప్ప మరే ఉద్దేశములేని అర్ధంలేనివిగాను, అలంకారక జనబాహుళ్యముగాను అగును.

మన సహజగుణముల ద్వారానే వెళ్ళుట మాత్రమే ఇది సరిపోదు.

ఉత్తమమైన ఉద్దేశములు కలిగి ఉండుట మాత్రమే సరిపోదు.

మన సహజ భావాలపై మాత్రమే ఇది ఆధారపడియుండుట సరిపోదు.

మనల్ని నడిపించుటకు నిజమైన మైలురాళ్ళు లేకుండా, తిన్నని ఆత్మీయ మార్గమును అనుసరిస్తున్నామని మనం అనుకొన్నప్పటికి---ఆత్మ యొక్క నడిపింపు లేకుండా---మనము దారితప్పే స్వభావాన్ని కలిగియుంటాము.

కాబట్టి, మన కనికరముగల దేవుడు ఆయన బిడ్డలకు అందించిన మైలురాళ్ళను చూచుటకు మన కన్నులను తెరుచుకొందాము. దేవుని యొక్క వాక్యమును చదివి, విని మరియు అన్వయించుకొందాము. వాస్తవమైన ఉద్దేశ్యంతో ప్రార్థన చేసి మరియు ఆత్మ యొక్క ప్రేరణలను విని మరియు వెంబడించెదము. మనము ఒకసారి మన ప్రియమైన పరలోక తండ్రిచే అందించబడిన అద్వితీయమైన మైలురాళ్ళను గుర్తించిన తరువాత, వాటిపై మన మార్గమును తప్పక నిర్ధారించాలి. ఆత్మీయ మైలురాళ్ళ వైపు మనము సంచరిస్తున్నప్పడు క్రమమైన మార్గపు దిద్దుబాట్లు కూడా మనము చేసుకోవాలి.

ఈ విధంగా, మనము గుండ్రముగా తిరగము కానీ గొప్ప పరలోక దీవెనవైపు విశ్వాసము మరియు నిశ్చయతతో నడుస్తాము, అది క్రీస్తు యొక్క శిష్యత్వము యొక్క తిన్నని మరియు ఇరుకైన మార్గములో నడుచువారందరి యొక్క జన్మహక్కు.

**వివరణలు**

1. See Jan L. Souman and others, “Walking in Circles,” *Current Biology* 19 (Sept. 29, 2009), 1538, cell.com/current-biology/issue?pii=S0960-9822(09)X0019-9.
2. See, for example, “A Mystery: Why Can’t We Walk Straight?” npr.org/blogs/krulwich/2011/06/01/131050832/a-mystery-why-can-t-we-walk-straight.

## ఈ సందేశము నుండి బోధన

మీరు ఈ సందేశము నుండి బోధించుటకు సిద్ధపడుచున్నప్పడు, గుండ్రముగా తిరిగిన ప్రజల గురించి లేదా ఆత్మీయ మైలురాళ్ళచే నడిపించబడ్డ ప్రజల యొక్క ఉదాహరణల కొరకు లేఖనములను మీరు వెదకవచ్చు. ఈ లేఖనములతో మీ అధ్యయనము మొదలుపెట్టవచ్చును: సంఖ్యాకాండము 14: 26-33; 1నీఫై 16:28-29; ఆల్మా 37: 38-47. మీరు ప్రేరేపణగా భావిస్తే, మీరు బోధించు వారితో ఈ ఉదాహరణల నుండి మీ ఆలోచనలను పంచుకొనవచ్చును. ఈ కథల నుండి మనము ఏమి నేర్చుకొనవచ్చునో వారిని అడుగుము.

మీ కొరకు మైలురాళ్ళు

అధ్యక్షులు థామస్ ఎస్. మాన్‌సన్

ఆత్మీయ అస్థిరతను తప్పించుకొనుటకు సర్వసభ్య సమావేశము మరియు లేఖనములు మైలురాళ్ళుగా మనకు సహాయపడునని అధ్యక్షులు ఉక్‌డార్ఫ్ వివరించారు. మీ జీవితమును ప్రభావితం చేసిన మరియు నడిపించిన ఇతర ఆత్మీయ మైలురాళ్ళను గురించి యోచించుము. మీ దినచర్య పుస్తకములో మీ అనుభవాలను వ్రాయుము. అధ్యక్షులు థామస్ ఎస్. మాన్‌సన్ నుండి ఈ వ్యాఖ్యానములు మీకు సహాయ పడవచ్చును:

“కారు చీకటి రాత్రిలో మీ గోత్రజనకుని దీవెనలు మీకు సహాయపడతాయి. మీ జీవిత ప్రమాదముల నుండి అవి మిమ్ములను నడిపించును. . . . మీ దీవెనను మంచిగా మడతబెట్టి, భద్రముగా దాచిపెట్టకూడదు. దానిని ఫ్రేముకట్టించుట లేదా ప్రచురించబడుట చేయకూడదు. బదులుగా, దానిని చదవాలి. దానిని ప్రేమించాలి. దానిని వెంబడించాలి.”

“Your Patriarchal Blessing: A Liahona of Light,” *Ensign,* Nov. 1986, 66.

“సురక్షితంగా తిరిగి వెళ్ళుటను నిశ్చయపరచుటకు ఆయన నుండి మనము నడిపింపును పొందగల సాధనము అందించకుండా మన పరలోక తండ్రి మనలను నిత్య ప్రయాణములో ప్రవేశపెట్టలేదు. నేను ప్రార్థన గురించి మాట్లాడుతున్నాను. ఆ మెల్లని, నెమ్మదిగల స్వరము నుండి గుసగుసలను గూర్చి నేను కూడ మాట్లాడతున్నాను.”

“The Race of Life,” *Liahona,* May 2012, 92.

నా మార్గమును నేను కనుగొనగలను

మనము ఆత్మీయ మైలురాళ్ళను తప్పక వెంబడించాలని అధ్యక్షులు ఉక్‌డార్ఫ్ చెప్పెను ఎందువలననగా అవి మనము సరియైన దానిని ఎన్నుకొనుటకు మరియు రక్షకునికి దగ్గరగుటకు మనకు సహాయపడును. ఈ మైలురాళ్ళలో కొన్ని, ప్రార్థన, లేఖనములు, సర్వసభ్య సమావేశము, మరియు లియహోనా.

గత సర్వసభ్య సమావేశము నుండి ఒక ప్రసంగమును మీ కుటుంబముతో కలిసి చదువుము. సరియైన మార్గములో నిలకడగా మనము ఉండుటకు ప్రసంగీకుడు ఏమని సలహా ఇచ్చెను? మీరు నేర్చుకొన్న దానిని మీ జీవితంలో అన్వయించుకొనుటకు మీ కుటుంబముతో కలిసి లక్ష్యములను ఏర్పరుచుకొనుము.

అన్ని హక్కులు కలిగియున్నవి. యు ఎస్ ఎ నందు ముద్రించబడినది. ఆంగ్ల ఆమోదము: 6/12. అనువాద ఆమోదము: 6/12. First Presidency Message, June 2013 యొక్క అనువాదము . Telugu.10666 421.

# దర్శించి బోధించు సందేశము

## కుటుంబ చరిత్రలో ఆనందము

ప్రార్థనాపూర్వకంగా ఈ సందేశాన్ని చదువుము, మరియు మీరు దర్శించు సహోదరీలతో తగిన విధంగా దీనిని చర్చించుము. మీ సహోదరీలను బలపరచుటలో సహాయపడేందుకు మరియు ఉపశమన సమాజమును మీ స్వంత జీవితంలో క్రియాశీలకంగా చేసేందుకు ప్రశ్నలను ఉపయోగించుము. మరిన్ని వివరముల కొరకు, **reliefsociety.lds.org** కు వెళ్ళుము.

ఏలీయా యొక్క ఆత్మ, "కుటుంబము యొక్క దైవ స్వభావమును గూర్చి పరిశుద్ధాత్మ సాక్ష్యము వహించుట యొక్క ప్రత్యక్షత" అని పన్నెండు అపొస్తలుల కోరము యొక్క ఎల్డర్ రస్సెల్ ఎమ్. బల్లార్డ్ చెప్పెను.1

క్రీస్తు యొక్క పునఃస్థాపించబడిన సంఘ సభ్యులుగా, మన పూర్వీకులను వెదికి మరియు సువార్త యొక్క రక్షణ విధులను వారికి అందించుటకు మనము నిబంధన బాధ్యతను కలిగియున్నాము. మనము లేకుండా వారు "పరిపూర్ణులు" కాలేరు (హెబ్రీయులకు11:40), మరియు "మన మృతులు లేకుండా మనము కూడా పరిపూర్ణులము కాలేము" (సి మరియు ని 128:15).

మన నిత్య జీవితము యొక్క దీవెనల కొరకు సిద్ధపరచుటకు మరియు మన విశ్వాసమును మరియు వ్యక్తిగత నీతిని వృద్ధి చేసుకొనుటకు కుటుంబ చరిత్ర కార్యము మనకు సహాయపడును. కుటుంబ చరిత్ర సంఘము యొక్క మిషను యొక్క కీలక భాగం మరియు అందరికి రక్షణ కార్యమును మరియు ఉన్నత స్థితిని సాధ్యపరచును.

పన్నెండు మంది కోరము యొక్క అధ్యక్షులు, అధ్యక్షులు బాయిడ్ కె. పాకర్, చెప్పెను: "మన స్వంత వరుసలను మనము పరిశోధన చేసినప్పుడు మనకు ఒక్క పేర్లలో కంటే మరింత ఆసక్తిని పొందుతాము . . . . మన ఆసక్తి మన హృదయాలను మన తండ్రుల వైపు త్రిప్పను---మనము వారిని కనుగొనుటకు మరియు వారిని తెలుసుకొనుటకు మరియు వారికి సేవ చేయుటకు కోరతాము."2

లేఖనముల నుండి

మలాకీ 4:5-6; 1 కొరింథీయులు 15:29; సి మరియు ని 124:28-36; 128:15

మన చరిత్ర నుండి

ప్రవక్తయైన జోసఫ్ స్మిత్ చెప్పెను, "దేవుడు ఈ లోకములో మనపై ఉంచిన గొప్ప బాధ్యతేమనగా మన మృతులను వెదుకుట.' '3 చనిపోయిన మన పూర్వీకుల కొరకు దేవాలయములో ప్రతినిధిగా సేవ చేయవచ్చును మరియు వారికి అవసరమైన విధులను నెరవేర్చవచ్చును.

ఇల్లినాయిస్, నావూ యొక్క సాలీ రాండల్, తన యొక్క 14-సంవత్సరముల-వయస్సు గల కుమారుడు మరణించెను, నిత్య కుటుంబముల యొక్క వాగ్దానమునందు గొప్ప ఓదార్పును కనుగొనెను. వారి కుమారుని కొరకు ఆమె భర్త బాప్తీస్మము తీసుకొన్న తరువాత, ఆమె తన బంధువులకు ఇలా వ్రాసెను: "వెనుక ఉన్న వారిని గూర్చి మనకు ఏమి తెలియనప్పటికినీ మరణించిన మన (పూర్వీకులకు) అందరి కొరకు మనము బాప్తీస్మము పొందగలము. . . మరియు వారిని రక్షించగలము ఇది ఎంత మహిమగల సంగతి." తరువాత ఆమెకు తన బంధువుల వివరములు పంపమని ఆమె వారిని కోరి, ఇలా చెప్పెను, " (మా కుటుంబమును) రక్షించుకొనుటకు నేను ఏమి చేయగలనో అది చేయుటకు నేను ఇష్టపడుచున్నాను."4

**వివరణలు**


1. Russell M. Nelson, "A New Harvest Time," *Liahona,* July 1998, 34.
2. Boyd K. Packer, "Your Family History: Getting Started," *Liahona,* Nov. 2011, 17.
3. *Teachings of Presidents of the Church: Joseph Smith* (2007), 475.
4. See *Daughters in My Kingdom: The History and Work of Relief Society* (2011), 20–21.


నేను ఏమి చేయగలను?

1. కుటుంబ చరిత్రను చేయుటకు సహోదరీలకు నేను ఎలా సహాయము చేయగలను?

2. నేను నా వ్యక్తిగత చరిత్రను వ్రాయుచున్నానా?


అన్ని హక్కులు కలిగియున్నది. యు ఎస్ ఎ నందు ముద్రించబడినది. ఆంగ్ల ఆమోదము: 6/12. అనువాద ఆమోదము: 6/12. Visiting Teaching Message, June 2013 యొక్క అనువాదము, Telugu. 10666 421.